**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.15.10.2018.**

## <u>నకిలీ మరణధృవీకరణ పత్రాలను చూపించి మోసగించిన కేసులో మహిళా నిందితురాలికి రెండు సంవత్సరాలు జైలు శిక్ష మరియు జరిమాన</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని గవర్నర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం.నెం.303/2009 సెక్షన్ 209, 198, 471, 420 ఐ.పి.సి.** కేసులో నిందితురాలైన హైదరాబాద్, యూసఫ్‌గుడా, శ్రీకృష్ణానగర్‌కు చెందిన దేసు దుర్గాకుమారి అలియాస్ చుక్కా శ్రీదేవిపై ది.15.10.2018న 2వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం రుజువైనందున నిందితురాలికి రెండు సంవత్సరాలు జైలు శిక్ష మరియు రూ.8,000 జరిమాన విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి విజయవాడ నగర తాహసిల్‌దారు శ్రీ సిహెచ్ రమేష్ బాబు గారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు హైదరాబాద్, యూసప్‌గుడా, శ్రీకృష్ణానగర్‌కు చెందిన దేసు దుర్గాకుమారి అలియాస్ చుక్కా శ్రీదేవి గతంలో విజయవాడలో ఉండి రెండు పెళ్ళిళ్ళు చేసుకుని వారితో విడిపోయి వారిపై పోలీసుకేసులు పెట్టడం జరిగింది. మరలా ఆమె మూడవ వివాహం చేసుకుని అతనిపై కూడా కేసు పెట్టగా సదరు మూడవ వివాహం చేసుకున్న వ్యక్తి దేసు దుర్గాకుమారి అలియాస్ చుక్కా శ్రీదేవి మొదటి భర్త చనిపోలేదని సికింద్రాబాద్ ఫ్యామిలీ కోర్టులో పిటీషన్ వేయగా దుర్గాకుమారి మాత్రం తన మొదటి భర్త బ్రతికి ఉండగానే ది.02.08.2004న చనిపోయినట్లుగా మరణధృవీకరణ పత్రాలను సృష్టించి మోసం చేసినట్లు తెలింది.

ఈ నేపథ్యంలో జరిగిన సంఘటనపై విజయవాడ నగర తాహసిల్‌దారు శ్రీ సిహెచ్ రమేష్ బాబు గారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గవర్నర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా నిందితురాలైన హైదరాబాద్, యూసఫ్‌గుడా, శ్రీకృష్ణానగర్‌కు చెందిన దేసు దుర్గాకుమారి అలియాస్ చుక్కా శ్రీదేవిని అరెస్ట్ చేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితురాలైన హైదరాబాద్, యూసఫ్‌గుడా, శ్రీకృష్ణానగర్‌కు చెందిన దేసు దుర్గాకుమారి అలియాస్ చుక్కా శ్రీదేవిపై కేసు నిరూపించ బడటంతో, 2వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీ వెంకటేశ్వర్లు గారు, ఈ రోజు అనగా ది.15.10.2018న నిందితురాలికి రెండు సంవత్సరాలు జైలు శిక్ష మరియు రూ.8,000 జరిమాన విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది. ఈ కేసును ప్రాసిక్యూషన్ తరుపున శ్రీ విజయలక్ష్మి గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో సాక్షులను విచారించడం జరిగింది.

---xx---